**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి
సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి
సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి
సరైన జీవితమే ఉండదు.


RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

బుధవారం, 21 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 70


# మహిళా సంఘాలకు శుభవార్త

## – 2 పథకాలపై కీలక ప్రకటన చేసిన భట్టి విక్రమార్క

- భట్టి విక్రమార్క కీలక ప్రకటన
- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు
- త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ :** తెలంగాణలోని మహిళా సంఘాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. వారికి వడ్డీ లేని రుణాల పంపిణీ, అర్హులైన వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశాలపై చర్చించేందుకు భట్టి విక్రమార్క.. మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్?లతో కలిసి కలెక్టర్లు, బ్యాంకు అధికారు లు, మెప్మా సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు ఉద్దేశించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల మంజూరు అమలులో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులకు ఈ రుణాలను సకాలంలో అందజేయాలని సూచించారు. అలాగే, అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను కూడా త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించి, వారికి కూడా ఈ పథకాలు అందేలా చూడాలని ఆయన సూచించారు. పంపిణీ కార్యక్రమాల్లో ఎలాంటి రద్దీ లేకుండా, క్రమబద్ధంగా జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ క్రమంలో అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను చేపడతామని తెలిపారు. అధికారుల సమన్వయంతో ఈ పంపిణీని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.భీంగల్ మున్సిపల్ పట్టణంలో 3,686 స్వయం సహాయక సంఘాల సభ్యులకు, 1,990 మంది తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల మహిళలకు కలిపి మొత్తం 5,676 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు ప్రకటించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకాల అమలులో పారదర్శకత, వేగం ఉండేలా చూస్తామని వారు భరోసా ఇచ్చారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా

## బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్



**న్యూ ఢిల్లీ :**బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నితిన్ నబీన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ధ్రువపత్రాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం కమల దళపతిగా నబీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ సహా పలువురు కేంద్రమంత్రులు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.

# డైవర్షన్ కోసమే నోటీసులు


## సీఎం రేవంత్‌పై హరీశ్ ఫైర్



**హైదరాబాద్, జనవరి20:** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం బీఆరచవతీతీచస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. రేపు అనగా.. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహి ల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు.హరీష్ రావు ఇంటికి పోలీసుల రాక.. గచ్చిబౌలిలోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన పోలీసులు.. ఆయన ఇంట్లో లేని సమయంలో కుటుంబ సభ్యులకు ఈ నోటీసులను అందజ ేశారు. ఒక ప్రైవేట్ వార్తా ఛానల్ ఎండీ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్ర ఏ మేరకు ఉందనే కోణంలో అధికారులు ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది. గతంలోనే హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించారంటూ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు చేయగా.. అప్పట్లో హైకోర్టు ఆ కేసును కొట్టివేసింది. అయితే ఇప్పుడు సిట్ అధికారులు నేరుగా నోటీసులు ఇవ్వడం గమనార్హం.సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు.మరోవైపు.. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్?రావు విచారణపై సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు విచారణను ఎంత కాలం కొనసాగిస్తాయని.. ఈ కేసులో ఇంకా ఏయే అంశాలు మిగిలి ఉన్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే నిందితుడు రెండు వారాల కస్టడీకి సహకరించారని గుర్తు చేస్తూ.. ఇంటరాగేషన్ ప్రక్రియను త్వరగా ముగించాలని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను అత్యున్నత న్యాయస్థానం మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది.సిట్ దర్యాప్తు వేగం.2024 జూన్ నెల నుంచి వి.సి. సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును లోతుగా విచారిస్తోంది. అప్పటి ఇంటెలిజెన్స్ అధికారుల పాత్రతో పాటు.. రాజకీయ నాయకుల ప్రమేయంపై సిట్ అనేక ఆధారాలను సేకరించింది. ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను అరెస్టు చేసి విచారించగా.. ఇప్పుడు రాజకీయ ప్రముఖుల వైపు దర్యాప్తు మళ్లింది. హరీష్ రావు విచారణకు హాజరైతే.. ఈ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ నోటీసులు ఇస్తున్నారని బీఆరచవతీతీచస్ శ్రేణులు ఆరోపిస్తుండగా.. చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి

### పరీక్షల తుది షెడ్యూల్ విడుదల



**అమరావతి**ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌నే ఫైనల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుం చి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్ష జరగనున్నాయి. ఈ మేరకు ఎస్‌ఎస్‌సీ బోర్డు విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు. పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా..

**మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్.**
**మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.**
**మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.**
**మార్చి 23వ గణితం.**
**మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.**
**మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్.**
**మార్చి31వ తేదీన సోషల్‌పరీక్ష నిర్వహిస్తారు.**

# హరీశ్‌రావును జైలుకు పంపాలని


## తహతహలాడుతున్నారు



**హైదరాబాద్, జనవరి20:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్?కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సెట్?లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి తహతహలాడు తున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్‌రెడ్డి సిట్ పెద్దదా అని ప్రశ్నల వర్షం కురిపిం చారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.బొగ్గు కుంభకోణంలో కిషన్‌రెడ్డికి వాటాలు.బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్?రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్?రావును విచారణపేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయటపెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజ?న్ రెడ్డి బెదిరింపులకు దిగుతు న్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రేవంత్ కేబినెట్?ను హరీశ్?రావు ఫుట్?బాల్ ఆడుకున్నారని సెటైర్లు వేశారు.

# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం

## తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం



**న్యూ ఢిల్లీ :**బీజేపీలో సాధారణ కార్యకర్త సైతం పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరై ప్రధాని మాట్లా డారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్య యుతంగా ఉంటాయని చెప్పా రు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్తను అనిపించుకోవటమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగతంలో ఎల్‌కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వ ంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు.“బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి” అంటూ మోదీ పిలుపునిచ్చారు.తెలంగాణ, బంగాల్‌లో అధికారం మాదే!గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్ పార్టీది కుటుంబ మోడల్ అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు.

# సినిమా టికెట్ ధరల పెంపుపై

## హైకోర్టు సీరియస్



**హైదరాబాద్, జనవరి 20:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. ‘మన శంకరవరప్రసాద్ గారు’ సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్?పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ నంబర్ చీశీ.1518 శీట 2026పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్?కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్–1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తోంది




**దావోస్:** నాలెడ్జ్ ఎకానమీ మన దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తోందని. దీని ద్వారా సంపద సృష్టి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని పేర్కొన్నారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగిం చుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందని ఆయన వెల్లడించారు. మంగళవారం.. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలతో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై చర్చించారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి, ఏపీ సానుకూలతలపై మాట్లాడారు.కొత్త విషయాలు తెలుసుకుంటా..దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్?కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటానని.. కొత్త ఆలోచనలు పంచుకుంటానని వెల్లడించారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వివరించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని ఏపీని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని చెప్పుకొచ్చారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్?లో ఉందని, దీంతో ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌లు అత్యుత్తమ గమ్య స్థానాలని చెప్పుకొచ్చారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారని తెలిపారు సీఎం.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, 21 జనవరి 2026

# కొమురవెల్లి మల్లన్న సేవలో తుమ్మల పాండురంగారెడ్డి

**-శ్యామల జోగిని బోనం కార్యక్రమంలో పాల్గొన్న అమీన్‌పూర్ మాజీ చైర్మన్**
**- జిహెచంసి ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు**





**అమీన్ పూర్ జనవరి 20:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామి వారి పట్నం వారోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమీన్?పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనం అనంతరం, ప్రముఖ జోగిని శ్రీ శ్యామల నిర్వహించిన బోనం కార్యక్రమంలో పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో బోనాన్ని నెత్తిన ఎత్తుకుని, మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించారు. అమీన్?పూర్ జిహెచచవతీతీచంసి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాండురంగారెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు నల్ల మాధవ్ రెడ్డి, సోనైల యాదగిరి,నరసింహ రెడ్డి,ఎల్లకొండ మహేంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజన్న టీ కొట్టు నిర్వాహకులు రాజు, మరియు ఇతర భక్తులు, అనుచరులు పాల్గొన్నారు.మల్లన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగగా, పట్నం వారోత్సవాల విశిష్టతను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

# బీఆర్‌స్ పార్టీకి కేసులు కొత్త కాదు: వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్:** బీఆర్‌స్ పార్టీకి కేసులు కొత్త కాదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేటీఆర్, హరీశ్?రావు అనేక సార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఎన్నిసార్లు కేసులు పెట్టినా సరే కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. రెండేళ్లుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. సీరియల్ మాదిరిగా రోజుకో కేసు పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. హరీశ్?రావు బొగ్గు స్కాం బయటపెడితే.. రాత్రిలోపే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా మమ్మల్ని ఇబ్బంది పెట్టలేరని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఎంత వేధిస్తే.. తెలంగాణ సమాజం అంత ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని హెచ్చరించారు.సింగరేణి బొగ్గు స్కాంపై విచారణ జరిపించాలని వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో డిమాండ్ చేస్తానని వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.

# ప్రతి రైతూ సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలి

**ఖమ్మం జిల్లా, 20:** నేలకొండపల్లిలో సిద్దార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రసా యన ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల నేల విషతుల్యమవుతోం దన్నారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని చెప్పారు. ప్రతి రైతూ గతంలో మాదిరిగా సేంద్రియ సాగు వైపు దృష్టి సారించాలని చెప్పారు.దేశం?లో అత్యంత సారవంతమైన భూములు ఉన్నాయని నారాయణ అన్నారు. ఇక్కడ చదువుకున్న యువత ఇతర దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారని చెప్పారు. ఇక్కడ మనకు అన్నీ ఉన్నాయని, కానీ ఇంకా కరువులోనే బతుకుతున్నామని తెలిపారు. విత్తనాలు, ఎరువు కంపెనీలు బడా బాబులవే అని.. అవి కొనడం వల్ల కార్పొరేట్ కంపెనీలు లాభప డుతున్నాయని చెప్పారు. చిన్న జీయర్ స్వామి సమాజం బాగుండాలని ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఊపిరి ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ గద్దెలు కూల్చితే యుద్ధమే

**వరంగల్:** ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో సీఎం రేవంత్?రెడ బీఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ దిమ్మలను ముట్టుకుంటే రేవంత్‌రెడ్డి సంగతి తేలుస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరిం చారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి:కల్వకుంట్ల కవిత

**- జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు**
**- జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది**
**-జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి**


**హైదరాబాద్,జనవరి,20, మెదక్ టుడే న్యూస్,(స్టేట్ బ్యూరో)**
తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని,,జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని



జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం

**- నీలం మధు ముదిరాజ్..**
**- లక్డారం అయ్యప్ప స్వామి స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన**




**పటాన్ చేరు జనవరి: 20 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని నూతన దేవాలయాల




నిర్మాణానికి పురాతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ పనులను ఆయన పరిశీలించారు.అంతకుముందు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం లక్డారంలో చేపట్టడం సంతోషకరమన్నారు. ఇప్పటికే తనవంతుగా సహాయంగా ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

**- ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్ కుమార్**




**పటాన్ చేరు జనవరి :20(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడుకున్న, సమర్థవంతమైన నిర్మాణ




డిజైన్లకు దారితీస్తాయని ఐఐటీ హైదరాబాదులోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంత, ఆచరణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ఇంజనీరింగ్ డిజైన్, దాని సైద్ధాంతిక పునాదులు, ఆచరణాత్మక ఔచిత్యాన్ని డాక్టర్ ప్రభాత్ వివరించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో వాస్తవ-ప్రపంచ వినియోగాన్ని కూడా ప్రస్తావించడంతో పాటు, తగ్గిన పదార్థ వినియోగం, తక్కువ కార్యాచరణ ఖర్చులు, మెరుగైన సౌందర్యం అవసరమన్నారు.ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ ను ఉటంకిస్తూ, 'నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుండాలని' డాక్టర్ ప్రభాత్ వ్యాఖ్యానించారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్, కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుందని చెప్పారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

# తూప్రాన్ గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రం ఐ బి గెస్ట్ హౌస్ నందు మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది సామాజిక ఉద్యమాల నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు తూప్రాన్ ఐబి గెస్ట్ హౌస్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడంజరిగింది.కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సూర్యాపేట జిల్లాలో గత రెండునెలలుగాజరుగుతున్నటువంటి కర్ల రాజేష్ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నాయకత్వం ముందంజలో ఉండాలని తెలియజేస్తూ మరి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటలో మందకృష్ణ మాదిగ ఎలాంటి ఆదేశం ఇచ్చినప్పటికీ ఎట్టి పరిస్థితిలోనూ నిర్వహించే విధంగా కార్యాచరణ ఉంటుంది. కావున విషయం అందరికీ అర్థమయ్యేలా వివరణ తెలియజేస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి ముఖ్య



అతిథులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులుతాడేప మహేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్ ఎస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ ప్రత్యేకంగా కొలుపుల రామస్వామి మాదిగ రుక్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గ ఎన్నిక అయినా సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ జిల్లా మరియు వివిధ మండల నాయకులు జిల్లా మహిళా నాయకులు మాధవి తదితరులు శాలువాతో సన్మానం చేశారు.రాజ్యాంగం పుస్తకము కూడా ఇచ్చారు .ఎమ్మార్పీఎస్ మనోహరాబాద్ మండల అధ్యక్షులు వర్గంటి మురళి మాదిగమనోహరాబాద్ మండల్ ఎం ఎస్ పి నాయకులు బక్క శ్రీనివాస్ మాదిగఎమ్మార్పీఎస్ నిజాంపేట్ మండల్ అధ్యక్షులు శివ నూరి రామస్వామి మాదిగ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి పల్లెపాటి మాదిగ ఇట్టి కార్యక్రమానికి హాజరవడం జరిగింది.

# రుక్మాపూర్ లో విద్యుత్ షాక్ తో రైతు మృతి




**చేగుంట,జనవరి20మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో తన వ్యవసాయ పనులు వద్ద విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటనరుక్మాపూర్ గ్రామంలో మంగళవారం




చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మేకల కాశయ్యల కిష్టయ్య (55)తనకు ఉన్న నాలుగు ఎకరాల వరకు ఉన్న వ్యవసాయ పొలములో నాటు వేశాడు. పొలం వద్ద ఉన్న బోరు డబ్బాలో విద్యుత్ సరఫరా కావడం లేదని, వేసిన వరి నాటు ఎండిపోయే అవకాశం ఉందని, బోరు డబ్బాకు సరఫరా అయ్యే పొలం గట్టు పై ఉన్న విద్యుత్ సర్వీస్ వైర్ ను పరిశీలిస్తుండగా కిష్టయ్యకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై పొలములో పడి కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య లక్ష్మి కొడుకు వేణు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇట్టి విషయమై స్థానికులు కుటుంబ సభ్యులు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పటేల్‌గూడలో అక్రమ పెంట్ హౌస్ కూల్చివేత: నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక





**అమీన్ పూర్ జనవరి 20:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
కోర్టు ఆదేశాల మేరకు అమీన్ పూర్ జిహెచచవతీతీచంసి పరిధిలోని పటేల్?గూడలోని సృజన లక్ష్మీ నగర్?లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక పెంట్ హౌస్?ను మంగళవారం జీహెచ్?ఎంసీ అధికారులు కూల్చివేశారు. సృజన లక్ష్మీ నగర్?లోని ఒక భవనంపై నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా పెంట్ హౌస్ నిర్మించినట్లు ఫిర్యాదులు అందాయి. ఈ విషయంపై విచారణ జరిపిన న్యాయస్థానం, సదరు అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జీహెచ్?ఎంసీ ఏసీపీ పవన్, టీపీబీఓ రోహన్ సింగ్ నేతృత్వంలో అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేత పనులను ప్రారంభించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ మరియు పోలీసు శాఖల సమన్వయంతో ఈ తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిబంధనల ప్రకారం అనుమతించిన అంతస్తుల కంటే అదనంగా నిర్మించిన భాగాన్ని పూర్తిగా తొలగించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భవన నిర్మాణ సమయంలో యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణాలు చేపట్టాలి.అక్రమంగా అదనపు అంతస్తులు లేదా పెంట్ హౌస్?లు నిర్మిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్?ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు మరియు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.


# టీడీపీ నేతల ఫైర్ దందాలు, దౌర్జన్యాలు వేణురెడ్డికే చెల్లు

**హిందూపురం(అనంతపురం):** హిందూపురం నియోజకవర్గంలో దందాలు, దౌర్జన్యాలు చేయడం వైసీపీ నాయకుడు వేణురెడ్డికే చెల్లుతుందని గతంలో నియోజకవర్గ పరిధిలో చూశారంటూ టీడీపీ( నాయకులు ఆరోపించారు. వైసీపీ పురం ఇన్‌చార్జి దీపిక భర్త వేణురెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, వ్యక్తిగత కార్యదర్శులు టీడీపీ నాయకులపై ఆరోపణలు చేశారు. సూగూరు చెరువుకు గండి కొట్టారన్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వేణురెడ్డి మాటలను ఖండించారు.సూగూరు చెరువుకు గండికొట్టలేదని సూరప్పకుంటకు నీరు రావాలంటే మరువపక్కన కాలువ తీశారని అది అధికారుల సమక్షంలో జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క చెరువుకు చుక్కనీరు ఇవ్వని ఆ పార్టీ నాయకులు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దీపిక ఇన్?చార్జి అయిన తరువాత వేణురెడ్డి పెన్నానదిని లూటీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. వంద టిప్పర్లు పెట్టి ఇసుకను కర్ణాటకకు తరలించింది ఎవరని నిలదీశారు.స్త్రఎమ్మెల్యేకాని, ఆయన వ్యక్తిగత కార్యదర్శులు కాని ఎక్కడైనా అవినీతికి పాల్పడుతున్నట్లు నిరూపిస్తే రాజకీయంగా దూరంగా ఉంటామని టీడీపీ నాయకులు అన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, టీడీపీ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్?, నాయకులు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట శివశంకర్, మోదాశివ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో బీఆర్‌ఎస్‌కు భారీ షాక్: కాంగ్రెస్‌లో చేరిన ఇస్నాపూర్ మాజీ వార్డ్ సభ్యులు, కీలక నాయకులు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్**
**- అభివృద్ధిని చూసే కాంగ్రెస్?లో చేరుతున్నామన్న నాయకులు**





**పటాన్‌చెరు, జనవరి 20:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు కీలక నాయకులు, ప్రజా ప్రతినిధులు బీఆరచవతీతీచస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం పటాన్?చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో వీరంతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఇస్నాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు కీలక నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 50 మంది కార్యకర్తలు బీఆరచవతీతీచస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై నమ్మకంతోనే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, అందరం కలిసి పటాన్‌చెరు అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని, కాట శ్రీనివాస్ గౌడ్ కృషిని చూసి తాము కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇస్నాపూర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయి ఆదాయం చరిత్ర సృష్టించిన ఏపీఎస్ఆర్టీసీ



**అమరావతి, జనవరి 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) ఆదాయంలో రికార్డ్ సృష్టించింది. జనవరి 19న ఒక్క రోజులోనే రూ.27.68 కోట్ల ఆదాయం సాధించింది. ఆర్టీసీ చరిత్రలోనే అత్యధిక రోజువారీ ఆదాయ రికార్డ్‌ను నెలకొల్పింది. జనవరి 19న ఆర్టీసీ బస్సుల్లో అత్యధికంగా 50.6 లక్షల మంది ప్రయాణించారు.సంక్రాంతి సెలవులు ముగియడంతో ప్రజలంతా సొంతూళ్ల నుంచి తిరుగు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసింది ఆర్టీసీ. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ప్రత్యేక బస్సులు నడిపి, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చింది. ఈ అసాధారణ విజయానికి కారణమైన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లు, అధికారులందరినీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు ప్రత్యేకంగా అభినందించారు.కాగా.. సంక్రాంతి తిరుగు ప్రయాణంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ముందుగానే అంచనా వేసిన ఆర్టీసీ అధికారులు.. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. బస్సు షెడ్యూల్స్‌ను పెంచడం, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆన్‌లైన్ బుకింగ్‌లను సులభతరం చేయడం చర్యలతో ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.

# ప్రజా సమస్యలపై పాలకుల నిర్లక్ష్యంపై మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఆగ్రహం

**- డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్?కు వినతి పత్రం అందజేత**





**అమీన్‌పూర్, జనవరి 20: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్ అమీన్?పూర్ జిహెచచవతీతీచంసి పరిధిలోని కె.ఎస్.ఆర్ కాలనీ, రోడ్ నంబర్ 5 మరియు టెంపుల్ రోడ్డు ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ మంగళవారం అధికారులకు వినతి పత్రం సమర్పించారు. గత నెల రోజులుగా పగిలిన పైపుల నుండి మురుగునీరు రోడ్లపై పారుతూ, ఆ ప్రాంతం మురుగు కూపంగా మారిన దృశ్యాలను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జిహెచచవతీతీచంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ని కలిసి సదువు మల్లేష్ వినతి పత్రం అందజేశారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న నరకయాతనను వివరించిన ఆయన, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రతను చూడాలని కోరారు.మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తుండటంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ముఖ్యంగా టెంపుల్ రోడ్డు కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పన్నులు కడుతున్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో యంత్రాంగం వైఫల్యం చెందిందని విమర్శించారు.పగిలిన డ్రైనేజీ పైపులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, మురుగునీటి లీకేజీని అరికట్టాలి.రోడ్లపై నిలిచిన బురదను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుధ్య చర్యలు చేపట్టాలి.జిహెచచవతీతీచంసి అధికారులు తక్షణమే స్పందించి పనులు ప్రారంభించకపోతే, కాలనీ వాసులతో కలిసి జిహెచచవతీతీచంసి కార్యాలయం ముందర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే



**అమరావతి, జనవరి 20:** గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్‌లపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్?లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు.ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బుదితి రాజశేఖర్, కృష్ణ బాబు సహా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ ప్రత్యేక పూజలు





**చేగుంట,జనవరి20 మెదక్ టుడే న్యూస్** వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన చేగుంటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారికి అభిషేకం సామూహిక కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి, నగరేశ్వర స్వామికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ కమిటీ నిర్వాహకులు తొడుపునూరి నగేష్, రాజేశ్వర్ సార్ తడుపునూరి హనుమయ్య ఎల్దీ బాలేశం, మాశెట్టి నాగభూషణం, అయిత పరంజ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, అయితే రఘురాములు,పబ్బ నగేష్,కాచం చందు, మిరపకాయల వెంకటేశం, ఎర్రం శంకర్,ఎన్ శ్రీనివాస్, టి శ్రీనివాస్,తొడుపునూరి నర్సింలు, గణేష్,మహేష్, పూర్ణచందర్, గోలి గురుమూర్తి, నర్సింలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు తీపికబురు రూ.288 ప్రీమియంతో రూ.30 వేలు బీమా

**అమరావతి, జనవరి 20:**మన దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడేది వ్యవసాయ ఆధారిత రంగాలపైనే. అందులో పాడిపశువుల పెంపకం ఒకటి. ఈ నేపథ్యంలో పాడి రైతుల కోసం ప్రభు త్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి. వారికి ఆర్థిక భరోసా అందించేందుకు కృషి చేస్తుంటాయి. అందులో భాగంగా ఏర్పాటు చేసిన పథకమే పశు బీమా పథకం. ఏపీ ప్రభుత్వం పాడి రైతుల కోసం పశు బీమా పథకాన్ని మళ్లీ తీసుకువచ్చింది. బడ్జెట్ విడుదల కావటంతో జిల్లాల్లో పశు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. పశు బీమా పథకం ద్వారా పశు పోషకులకు (పాడి రైతులు) లబ్ధి చేకూరనుంది. బీమా చేసిన పశువులు అనారోగ్య కారణాలతో మరణిస్తే.. ఆ రైతుకు బీమా కింద పరిహారం అందించనున్నారు.ఇందులో రైతులకు ఉన్న మరో ప్రయోజనం ఏమిటంటే.. బీమా ప్రీమియం మొత్తంలో 85 శాతం ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిగతా 15 శాతం ప్రీమియం రైతు తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. అందులోనూ మేలు జాతి పశువులకు ప్రీమియం ఒక రకంగా.. నాటు జాతులకు తక్కువ ప్రీమియం ఉంది.ఉదాహరణకు మేలు జాతి పశువులు ఉన్న రైతులు. తమ పశువులకు 288 రూపాయల ప్రీమియం చెల్లిస్తే.. 30 వేల రూపాయల వరకూ బీమా పొందవచ్చు. ఇక నాటు జాతి పశువుల విషయానికి వస్తే రూ.144 ప్రీమియం చెల్లిస్తే.. 15 వేల రూపాయల వరకూ బీమా సౌకర్యం కల్పిస్తారు.అలాగే మేకలు, గొర్రెలు, పందులకు అయితే రూ.6000 బీమా కల్పిస్తున్నారు. ఒక కుటుంబం పది పశువుల వరకూ బీమా తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల పాటు బీమా వర్తిస్తుందని అధికారులు చెప్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెంది.. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పాడి రైతులే ఇందుకు అర్హులని వెల్లడించారు.

# తమిళనాడులో మళ్లీ గవర్నర్ సర్కార్ అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

**తమిళనాడు:** అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ తమిళనాడులో గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారం మళ్లీ మొదలైంది. తాజాగా మంగళవారం ఉదయం అసెంబ్లీ సెషన్ ప్రారంభం కాగానే రాజకీయ రగడ రాచుకుంది. శాసన సభను ఉద్దేశించి ప్రసంగించడానికి గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీకి చేరుకున్నారు. తొలుత తమిళనాడు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ప్లే చేసి, అందరూ ఆలపించాలని అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు గవర్నర్ సూచించారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో అసెంబ్లీలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. అలా అసెంబ్లీ ప్రసంగించకుండా గవర్నర్ వాకౌట్ చేయండి ఇది మూడోసారి.మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది. 'సభలో పదేపదే గవర్నర్ ఆర్?ఎన్ రవి మైక్?ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు' అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్?కు ఇచ్చిందని, అందుకే



ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్?భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది. ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది.మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్‌రాష్ట్ర అసెంబ్లీ సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ గవర్నర్ ఆర్?ఎన్ రవి వాకౌట్ చేశారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగించాలనే సంప్రదాయానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని సీఎం స్టాలిన్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ రూల్స్ ఏవీ లేవన్నారు. ఆరచవతీతీచన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. అందుకే రాష్ట్రానికి గవర్నర్? అక్కరలేదనే వైఖరికి డీఎంకే కట్టుబడి ఉందని స్టాలిన్ చెప్పారు. గత సీఎంలు అన్నాదురై, కరుణానిధి కూడా ఇదే విధమైన వైఖరితో పనిచేశారన్నారు. తాను కూడా వారి బాటలోనే నడుస్తున్నట్లు పేర్కొన్నారు.

## శబరిమల బంగారం చోరీ కేసు కేరళ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు



**శబరిమల :** శబరిమల ఆలయ బంగారం చోరీ కేసులో ఈడీ నేడు కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సోదాలు చేపట్టింది. మొత్తం 21 చోట్ల సోదాలను ప్రారంభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్, దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు ఎ.పద్మకుమార్ కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. నిధులను మళ్లించిన తీరు, లబ్ధిదారులు ఎవరో తేల్చే దిశగా ఆధారాలు సేకరించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. మరోవైపు, ఈ కేసుపై హైకోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కూడా విచారణను ముమ్మరం చేసింది. శబరిమల ఆలయ సన్నిధానంలోని బంగారు తాపడాల నాణ్యతను పరీక్షించేందుకు త్వరలో శాంపిల్స్?ను సేకరించనుంది శబరిమల ఆలయ తాపడాల పునరుద్ధరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో కేరళ పోలీసులు ఎఫచవతీతీచఆర్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా ఈడీ కూడా పీఎమచవతీతీచల్?ఏ చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టింది. బంగారం చోరీకి సంబంధించి దేవశ్వం బోర్డు అధికారులు, మధ్యవర్తులు, జువెలర్స్? కలిసి భారీ కుట్రకు తెరలేపినట్టు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆలయంలోని బంగారు తాపడాలను రాగి తాపడాలుగా రికార్డుల్లో తప్పుడు వివరాలు నమోదు చేయించి గోల్?మాల్?కు తెరతీసినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. నిజానిజాలు తేల్చేందుకు సంబంధిత విభాగాల అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## బీజేపీ ఎంపీ ఇంట్లో చోరీ రూ.5.4 లక్షలు ఎత్తుకెళ్లిన మాజీ పనిమనిషి



**ఢిల్లీ :** బీజేపీ ఎంపీ, నటుడు మనోజ్ తివారీకి చెందిన ముంబైలోని ఇంట్లో దొంగతనం జరిగింది. గతంలో ఆ ఇంట్లో పని చేసిన మాజీ పనిమనిషి ఒకరు ఈ చోరీకి పాల్పడ్డట్లు సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా వెల్లడైంది. రెండు దఫాలుగా జరిగిన చోరీలో మొత్తం రూ.5.4 లక్షలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. మనోజ్ తివారి భోజ్ పురి సినీ పరిశ్రమలో నటుడిగా, సింగర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు.అతడు ప్రస్తుతం ఈశాన్య ఢిల్లీ నుంచి బీజేపీ తరఫున ఎంపీగా గెలుపొందారు. అతడికి ముంబైలోని అంధేరి ప్రాంతంలో ఒక ఫ్లాట్ ఉంది. ఆ ఫ్లాట్లో కొంతకాలం క్రితం సురేంద్ర కుమార్ దీనానాథ్ శర్మ అనే వ్యక్తి పని చేసేవాడు. అతడిని రెండేళ్లక్రితం పనిలోనుంచి తొలగించారు. కానీ, ఇంట్లో పనిచేసిన సమయంలో ఇంటికి సంబంధించి డూప్లికేట్ కీ రెడీ చేసుకున్నాడు. గత ఏడాది జూన్ నెలలో, ఇంట్లో ఎవరూ లేని సమయంలో డూప్లికేట్ కీ ద్వారా ఇంట్లోకి అక్రమంగా చొరబడి రూ.4.4 లక్షలు దొంగిలించాడు. అప్పట్లో ఈ చోరీ ఎవరు చేశారో గుర్తించలేకపోయారు. ఈ ఘటనతో ఇంట్లో సీసీ కెమెరాలతోపాటు, థెఫ్ట్ అలర్ట్ ఏర్పాటు చేసుకున్నారు. అయితే, తాజాగా దీనానాథ్ శర్మ మరోసారి చోరీ చేశాడు. అదే డూప్లికేట్ కీతో ఇంట్లోకి ప్రవేశించి కప్ బోర్డులోని రూ.1 లక్ష ఎత్తుకెళ్లాడుకానీ, ఈసారి తివారి మేనేజర్ పాండే మొబైల్ కు దీనికి సంబంధించి అలర్ట్ వచ్చింది. ఇంట్లోకి ఎవరో అక్రమంగా ప్రవేశించారనే అలర్ట్ తో మొబైల్ ద్వారా సీసీ కెమెరాల్ని పరిశీలించగా.. శర్మ చోరీ చేయడాన్ని గుర్తించారు. దీంతో అక్కడి సెక్యూరిటీకి సమాచారం గా.. పోలీసుల సహకారంతో నిందితుడు దీనానాథ్ శర్మను అదుపులోకి తీసుకెళ్లారు. రూ.1 లక్ష స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# ఆఫీస్‌లో రాసలీలలు- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు సస్పెండ్

**కర్ణాటక :** కన్నడ నటి రన్యారావు తండ్రి, కర్ణాటక రాష్ట్ర డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు సస్పెండ్ అయ్యారు. ఆఫీస్‌లోనే పలువురు మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు వీడియోలు వైరల్ కావడంతో కర్ణాటక ప్రభుత్వం విచారణ చేపట్టి రామచంద్రరావును సస్పెండ్? చేసింది. రామచంద్రరావు ప్రవర్తన నిబంధనలను ఉల్లఘించిందని ప్రభుత్వం పేర్కొంది. మంగళవారం ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది.'పబ్లిక్ న్యూస్ ఛానెళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో వైరల్ అయిన వీడియోలు, వార్తా నివేదికలను చూశాం. డీజీపీ స్థాయి అధికారి కె రామచంద్రరావు ఒక ప్రభుత్వ ఉద్యోగికి తగని విధంగా అసభ్యకరంగా ప్రవర్తించినట్లు గుర్తించాం. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించింది. సదరు అధికారి ప్రవర్తన ఆల్? ఇండియా సర్వీసెస్ నియమాలు 1968లో రూల్ 3ని ఉల్లంఘించింది. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. అందుకే తక్షణమే సస్పెండ్ చేయడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదు. సస్పెండ్? సమయంలో రామచంద్రరావుకు ఏఐఎస్ నియమాలు 1969లోని రూల్ 4 ప్రకారం జీవనభృతి లభిస్తుంది' అని ఉత్తర్వుల్లో ఉంది.దీనిపై కర్ణాటక హోంమంత్రి జీ



పరమేశ్వర స్పందించారు. తక్షణమే చర్యలు తీసుకోవాల్సి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నాం. అతను ఒక సీనియర్ అధికారి అని చూడకుండా, ఎటువంటి సంకోచం లేకుండా మేం చర్య తీసుకున్నాం. విచారణ తర్వాత వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయి. విచారణ తర్వాత ఏమైన జరగొచ్చు. రామచంద్రరావును ఉద్యోగం నుంచి తొలగించవచ్చు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు, ఏ డిపార్టమెంట్ కూడా ఇలాంటివి అంగీకరించదు, అందుకే మేం తక్షణమే చర్య తీసుకున్నాం. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో కలత చెందారు. ఇది మా శాఖకు సంబంధించిన విషయం. ఇది మాకు సరైనదిగా అనిపించలేదు' అని జీ పరమేశ్వర పేర్కొన్నారు.వీడియో వైరల్‌ఆంధ్రప్రదేశ్?కు చెందిన 1993 బ్యాచ్? ఐపీఎస్? అధికారి రామచంద్రరావు .డీజీపీ స్థాయిలో ఉన్న రామచంద్రరావు మే నెలలో పదవీ విరమణ పొందాల్సి ఉంది. ప్రస్తుతం డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ (డీసీఆర్ఈ) అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆఫీసులో మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉన్న వీడియోలు సోమవారం వైరల్ అయ్యాయి. సుమారు 40 సెకన్ల నిడివితో ఉన్న వీడియోలు బయటకు వచ్చాయి. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఆ వీడియోను చిత్రీకరించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారిన దృశ్యాలపై ఉన్నతాధికారులు దర్యాప్తును చేపట్టారు. ఒకవేళ అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య స్పందిస్తూ పెద్ద స్థాయి అధికారి అయినా చట్టానికి అతీతులు కాదని అన్నారు.

## 24 గంటల్లోగా ప్రూవ్ చేసుకోండి అవిముక్తేశ్వరానందకు నోటీసులు



**ప్రయాగ్‌రాజ్:** శంకరాచార్య అవిముక్తేశ్వరానంద ప్రయాగ్‌రాజ్‌లో గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. నిజమైన శంకరాచార్యా అవునా కాదా అని 24 గంటల్లోగా నిరూపించుకోవాలని ఆయనకు మాఘమేళ అధికారులు నోటీసులు జారీ చేశారు. మౌని అమావాస్య రోజున తన రథాన్ని అధికారులు అడ్డుకోవడంతో ఆయన ఆందోళనకు దిగారు. దీంతో మేళా అధికారులు రంగంలోకి దిగి.. 24 గంటల్లోగా నిజమైన శంకరాచార్య అని నిఆదేశించారు.మాఘ మేళ వద్ద అవిముక్తేశ్వరానంద క్యాంపును ఏర్పాటు చేశారు. అక్కడకు వెళ్లిన అధికారి అనిల్ కుమార్ నోటీసులు జారీ చేశారు. జ్యోషి మఠంకు చెందిన శంకరాచార్య పోస్టుపై చాన్నాళ్లుగా వివాదం చెలరేగుతున్నది. ఆ కేసు సుప్రీంకోర్టు ప?రిధిలో ఉన్నది. తుది తీర్పు వెల్లడించే వరకు ఎర్నీ శంక?రాచార్యగా ప్రకటించరాదు అని, పట్టాభిషేకం కూడా నిర్వహించరాదు అని 2022 అక్టోబర్ 14వ తేదీన సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. ఆ పోస్టును ఎవరూ ఆక్రమించరాదు అని కోర్టు చెప్పింది.కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మాఘమేళ క్యాంపు వద్ద జ్యోతిపీఠం శంక?రాచార్య అంటూ అవిముక్తేశ్వరానంద బోర్డు పెట్టుకున్నారు.

# కేరళలోనూ వివాదం ప్రసంగంలో కొన్ని పేరాలు చదవని గవర్నర్

**కేరళ :** అసెంబ్లీ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అయితే.. తొలి రోజే శాసనసభలో వివాదం చెలరేగింది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్ ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాపీలోని పలు అంశాలను చదవకపోవడంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. మంత్రిమండలి ఆమోదించిన ప్రసంగం కాపీలోని రెండు భాగాలను గవర్నర్ చదవకుండా వదిలేశారని సీఎం పినరయి విజయన్?పేర్కొన్నారు. అర్లేకర్? సభ నుంచి వెళ్లిన తర్వాత సీఎం ప్రసంగిస్తూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రసంగం కాపీలో 12వ పేరా ప్రారంభ అంశాలను, 15వ పేరా ముగింపు అంశాలను గవర్నర్? చదవలేదని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు



సీఎం.ఇదే సమయంలో.. శాసన సభ స్పీకర్ ఏఎన్.షంసీర్ కూడా కీలక విషయాన్ని వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధాన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని పేర్కొన్నారు. కొన్ని అంశాలను వదిలేస్తూ.. గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమని స్పీకర్ స్పష్టం చేశారు.కాగా.. తమిళనాడు శాసనసభ సమావేశంలోనూ అక్కడి గవర్నర్? ఆరచవతీతీచన్.రవి ప్రసంగం మధ్యలోనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. గవర్నర్.. సభలో రాష్ట్ర గీతం అనంతరం జాతీయ గీతం వినిపించాలని కోరారు. అందుకు స్పీకర్ తిరు ఎం.అప్పవు నిరాకరించారు. తమిళనాడు అసెంబ్లీ సంప్రదాయం ప్రకారం రాష్ట్ర గీతం ఆలపించి, సభ ముగింపులో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. ఈ విషయంలో గవర్నర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# అలాంటి వారికి దేశ రాజకీయాల్లో చోటులేదు: నితిన్ నబీన్

భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.ప్రధాని మోదీపై ప్రశంసలు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన



తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్?కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్?తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు.ఈ సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతి పక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామ సేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.

## విషాదం హీలియం సిలిండర్ పేలి ఒకరి మృతి, 18 మందికి గాయాలు



**తమిళనాడు:** కల్లకురిచ్చి జిల్లాలోని మనలూర్‌పేటైలో తెన్‌పెన్నై నదీ ఉత్సవంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బెలూన్లలో గ్యాస్ నింపడానికి ఉంచిన ఓ హీలియం సిలిండర్పేలడంతో ఒకరు మృతి చెందారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారని తిరువణ్ణామలై జిల్లా కలెక్టర్ తర్పగరాజ్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యులు వెల్లడించారు.ప్రమాదానికి కారణమైన సిలిండర్ చిన్నదే అయినా.. ఒక్కసారిగా పేలడంతో అక్కడివారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారని స్థానికులు చెప్పారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని.. సిలిండర్ పేలిన ప్రదేశంలో ఫోరెన్సిక్ అధికారుల సాయంతో దర్యాప్తు చేపట్టారు. సిలిండర్?లో పీడనం ఎక్కువ కావడంవల్లే ప్రమాదానికి కారణమైన ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

# పట్నా హైకోర్టులో సరికొత్త రికార్డు- ఒకే రోజులో 510 కేసుల విచారణ

**పట్నా :** హైకోర్టులో సోమవారం రికార్డు స్థాయిలో కేసులపై విచారణ జరిగింది. ఏకంగా 510 కేసులను ఒకే రోజులో విచారణ జరిపి, హైకోర్టు చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. సోమవారం (జనవరి 19) జస్టిస్ ఆర్‌పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనం మద్యనిషేధ చట్టానికి సంబంధించిన కేసులపై విచారణ జరిపింది.బద్దలైన పాత రికార్డుపట్నా హైకోర్టు చరిత్రలో ఇప్పటివరకు ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో కేసులపై విచారణ జరిగిన దాఖలాలు లేవు. గతంలో ఒక రోజు 500 కంటే తక్కువ కేసులపై మాత్రమే విచారణ జరిగిన రికార్డు ఉంది. సోమవారం జస్టిస్ ఆర్?పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనంలో మొత్తం 510 కేసులు విచారణకు జాబితా చేశారు. దీంతో సోమవారం సరికొత్త రికార్డ్‌ను సృష్టించింది.'475 కేసులకు తక్షణమే





పరిష్కారం'జాబితాలో ఉన్న అన్ని కేసులను పట్నా కోర్టు సోమవారం విచారణకు పిలిచింది. న్యాయవాదులు హాజరు కాని కేసులను తదుపరి రోజుకు వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాదులు హాజరైన కేసులన్నింటిపై విచారణ పూర్తి చేసింది. మొత్తం 475 కేసులను అదే రోజు పరిష్కారించింది. కేసుల నిర్వాహణలో ప్రభుత్వ న్యాయవాదుల పాత్రకేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపీపీలు) చౌబే జవాహర్, రేణు కుమారి, నిత్యానంద్ తివారీ ముఖ్య పాత్ర పోషించారు. ఏపీపీల బృందం పెద్ద పరిమాణంలో ఉన్న కేసు డైరీలను చదివి, నిందితుల వివరాలను కోర్టుకు స్పష్టంగా తెలియజేశారు. దీంతో కోర్టు త్వరితగతిన ఆదేశాలు జారీ చేయగలిగింది. విచారణ సమయంలో కేసు డైరీలు, అందుకు సంబంధించిన వాస్తవాలు, నిందితుల క్రిమినల్ హిస్టరీ వంటి ప్రతి అంశాన్ని సవివరంగా పరిశీలించామి ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు తెలిపారు. దీంతో నిర్ణయం తీసుకునే అవకాశం లభించిందని చెప్పారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..